క్లుప్తంగా

మెనూ ప్రకారం భోజనం అందించాలి



ఆర్మూర్‌టౌన్: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మున్సిపల్ కమిషనర్ రాజు సిబ్బందికి సూచించారు. పెర్కిట్‌లో ఉన్న కేజీబీవీని కమిషనర్ మంగళవారం పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట కేజీబీవీ ప్రత్యేకాధికారిణి గంగామణి, సిబ్బంది ఉన్నారు.

సంక్రాంతిని అధికారికంగా నిర్వహించాలి

బోధన్‌టౌన్: సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి ఉష డిమాండ్ చేశారు. మంగళవారం సబ్‌కలెక్టర్ వికాస్ మహతోకు వినతి పత్రం అందజేశారు. పెరిగిన నిత్యావసర ధరలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని ప్రభుత్వం నియంత్రించాలని కోరారు. ఈశ్వరమ్మ, రాణి ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని గుండ్ల చెరువు వాకింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నికైంది. అధ్యక్షుడిగా పొల్కం గంగాధర్, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ యాదగిరి గౌడ్, కోశాధికారిగా చందన్ లక్ష్మీపతి, కార్యదర్శిగా మైస అరుణ్, సలహాదారులుగా గుండు భోజన్న, బోండ్ల గోపి, చెగంటి శ్రీనివాస్, కోడిగెల సుధాకర్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు కోలా వెంకటేష్, జో శ్రీనివాస్, బోండ్ల సంతోష్, మీసాల రాజేశ్వర్, గుర్రం విజయానంద్, బాద్గుణ శ్రీనివాస్, జగదీశ్, పింజ భూమేశ్వర్, పింజ రాజేశ్వర్, కొట్టాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన



నందిపేట్: మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రతలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ.. రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ ఆవశ్యకత, సైబర్ క్రైం, మద్యపానం, డయల్ 100, మహిళా భద్రత, క్రమశిక్షణ పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ రాజ్‌కుమార్, విభాగాధిపతులు కిశోర్, లావణ్య, లక్ష్మణ్‌శాస్త్రి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా



రుద్రూర్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కోటగిరి, పోతంగల్ మండల కేంద్రాల్లో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ తీరుపై నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టారు. ప్లకార్డులతో ప్రధాన రహదారిపై బైటాయించి నిరసన తెలిపారు. రైతుభరోసా ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలని, కౌలు రైతులకు, రైతు కూలీలకు రూ.12వేలు ఇవ్వాలని, దివ్యాంగుల ఫించన్లు రూ. ఆరు వేలకు పెంచాలని నినాదాలు చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటు ప్రజలతో కలిసి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మోచి గణేశ్, శివసూరి, రమేశ్ యాదవ్, నవీన్, ఫరూక్, సమీర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

జెన్‌కోలో ఏఈ కొలువు సాధించిన శ్వేత



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామానికి చెందిన సిరిపురం సాయేందర్, నాగమణి దంపతుల కుమార్తె శ్వేత జెన్‌కోలో ఏఈగా కొలువు సాధించింది. హైదరబాద్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా శ్వేత జెన్‌కో ఏఈగా నియామక పత్రాన్ని అందుకుంది. పాల్వంచ కేటీపీఎస్‌లో కొలువు సాధించడంపై తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

తహసీల్దార్లకు బీజేపీ నాయకుల వినతులు



ఆలూర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



ఆర్మూర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆర్మూర్‌టౌన్/ పెర్కిట్/ రుద్రూర్: అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్, ఇచ్చిన హామలను అమలు చేయాలని ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఓబీసీలపై జరుగుతున్న అన్యాయాలపై తహసీల్దార్లకు నాయకులు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు.

బీసీ ప్రజాగణన చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ జిల్లా అధికారి ప్రతినిధి జెస్సు అనిల్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో ఓబీసీలపై జరుగుతున్న అన్యాయాలపై తహసీల్దార్ గజనాంద్‌కు పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందించారు. బీసీ ప్రజా గణన చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని, బీసీలకు 42 నుంచి 62శాతం వరకు రిజర్వేషన్ ఇవ్వాలన్నారు. బీసీ సంక్షేమ నిధికి రూ.20వేల కోట్లు కేటాయించాలన్నారు. ఆలూర్ మండలానికి చెందిన బీజేపీ నాయకులు తహసీల్దార్ రమేశ్‌కు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 28 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు యామాద్రి భాస్కర్, యాదగిరి, డాక్టర్ అరుణ్, మల్లయ్య, ప్రశయ్‌తేజ్, మనీష్, సుభాష్, నవీన్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు వినతిపత్రం అందజేశారు. బాన్సువాడ నియోజకవర్గ ఓబీసీ మోర్చా ఇన్‌చార్జి నాగం సాయిలు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డిలో ప్రకటించిన విధంగా బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోటగిరి బీజేపీ మండల అధ్యక్షుడు వేముల నవీన్, ప్రధాన కార్యదర్శి శివ శంకర్, వాసు, గంగాధర్, జగదీశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కోటగిరిలో..

మతసామరస్యాన్ని పాటించాలి

• ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్‌టౌన్: ప్రజలు మతసామరస్యాన్ని పాటించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో రాష్ట్ర ప్రభుత్వంచే అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలను ఎమ్మెల్యే హాజరై ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యేసు బోధనలు ప్రపంచానికి శాంతిని చాటాయని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పట్టణంలోని నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని ప్రారంభించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని పేర్కొన్నారు. రానున్న సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టే నాయకులను ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, మైనార్టీ జిల్లా అధికారి గంగాశంకర్, ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, పాస్టర్ ప్రభాకర్, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

బోధనలో మెలకువలు పాటించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో అశోక్

వర్ని(చందూర్): విద్యా బోధనలో మెలకువలతో విద్యార్థులకు చదువు చెప్పాలని డీఈవో అశోక్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం చందూర్, కారేగాం ప్రాథమిక ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను తనిఖీ చేశారు. కారేగాం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. తాజా కూరగాయలతో మంచి భోజనాన్ని విద్యార్థులకు వండి పెట్టాలని వండిన భోజనాన్ని ఉపాధ్యాయులు తిన్న తర్వాతే విద్యార్థులకు అందించాలని సూచించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అంజన

మాక్లూర్: విద్యార్థులు పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంజనదాసరి అన్నారు. మంగళవారం మండలంలోని దాస్‌నగర్‌లో ఉన్న విజయ్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్, ఫేర్‌వెల్ పార్టీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా పయనించాలని సూచించారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న కలలను నెరవేర్చాలన్నారు. కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తరగతిలో చదివే పాఠాలను శ్రద్ధగా వింటే పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తారని అన్నారు. కళాశాలకు సేవలందించిన సీనియర్ విద్యార్థులకు ప్రత్యేక పురస్కారాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ప్రిన్సిపాల్ వి సురేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలి కార్మికుల అరెస్ట్



బోధన్‌లో హమాలీలను అరెస్టు చేస్తున్న పోలీసులు



ఆర్మూర్‌లో హమాలీలను అరెస్టు చేసిన పోలీసులు

ఆర్మూర్: రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషన్ పెంచిన రేట్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్మూర్ పట్టణంలో వారం రోజులుగా సమ్మె చేస్తున్న హమాలి కార్మికులను, యూనియన్ నాయకులను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. అనంతరం వారు పీఎస్ ఎదుట విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన హమాలి రేట్లను అమలు చేయాలని కోరుతూ సమ్మెకు దిగిన హమాలీలను అక్రమ అరెస్ట్ చేయడం సరైనది కాదంటూ తక్షణమే పెంచిన హమాలి రేట్లను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఆరెపల్లి సాయిలు, హమాలీ కార్మికులు మౌలానా, శ్రీకాంత్, మాదరి నరేశ్, దుర్గం రాజేందర్, శ్రీనివాస్, రహీం, ఫిరోజ్, పరశురామ్, కిష్టయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

బోధన్‌లో..

బోధన్‌టౌన్: సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న రాష్ట్ర సివిల్ సప్లయి హమీలను పోలీసులు మంగళవారం అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు. సివిల్ సప్‌లై హమాలీలతో కుదిరిన రేట్ల ఒప్పంద జీవోను విడుదల చేయాలని, రూ. 26 నుంచి రూ. 29 లకు పెరిగిన రేట్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులు, నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ హామీని అమలు చేయాలి

వర్ని: సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి డిమాండ్ చేస్తూ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సీఐటీయూ జిల్లా నాయకులు మంగళవారం మద్దతు తెలిపారు. ప్రభుత్వం హమాలీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. నాయకులు నన్నేసాబ్, లక్ష్మణ్, రాములు, యూసుఫ్, గౌస్ ఖాజా, మొహినుద్దీన్ పాల్గొన్నారు.



వివేకానంద బోధనలు స్ఫూర్తిదాయకం



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బోధమయానందజీ

రుద్రూర్: స్వామి వివేకానందుడి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానందజీ ఉద్బోధించారు. కోటగిరి మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వామి బోదమయానందజీ, విగ్రహ దాత జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ హాజరై విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ... స్వామి వివేకానంద బోధనలు దేశభక్తిని, ఆత్మ విశ్వాసం పెంపొందించేలా ఉంటాయన్నారు. ప్రపంచ దేశాలు సైతం స్వామి వివేకానంద బోధనలపై ఆకర్షితులయ్యారని వివరించారు. కార్యక్రమంలో అప్పల ప్రసాద్, పీవీ సుబ్బారావు, రామకృష్ణ సేవా సమితి సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దాడులు చేయడం సరికాదు

నవీపేట: బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మంత్రి రాజేందర్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిందని దాడి చేసిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



వైద్యం చేస్తున్న వైద్యురాలు

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యురాలు ప్రవళిక 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చాకు లింగం, దినేశ్ పటేల్, ప్రసాద్, వంశీ, సాయికుమార్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేస్తున్న సీఎం



ఆర్మూర్‌లో నూతన కమిటీని సన్మానిస్తున్న నాయకులు




మాక్లూర్‌లో నూతన కమిటీ సభ్యులు

ఆర్మూర్‌టౌన్: అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని చెప్పి మాదిగలను మోసం చేస్తున్నారని ఎంఎస్‌పీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి అన్నారు. పట్టణంలోని మెడికల్ భవన్‌లో మంగళవారం ఆర్మూర్ ఎమ్మార్పీఎస్ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీరణను అమలు చేయకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో వెయ్యి గొంతులు, లక్ష డప్పుల మహా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 7 నుంచి అన్ని జిల్లాల్లో డప్పు కళాకారుల సన్నాహాక రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మైలారం రాము, అధికార ప్రతినిధిగా గణేశ్, కోశాధికారిగా రవి, రోహిత్, సభ్యులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మైలారం బాలు, శ్యామ్, నాయకులు పాల్గొన్నారు.

మాక్లూర్‌లో..

మాక్లూర్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు- వెయ్యి వేల గొంతుకల మహాసభను విజయవంతం చేసేందుకు మండలాల వారిగా నూతన కమిటీలను ఎన్నుకున్నట్లు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సరికెల పోశెట్టి తెలిపారు. మండల కేంద్రంలో మహిళ విభాగం అధ్యక్షురాలు పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ భూమయ్య ఆధ్వర్యంలో మాక్లూర్ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా పి చిరంజీవి, ఉపాధ్యక్షులుగా కె రమేశ్, ఎం నర్సయ్య. మండల ప్రధాన కార్యదర్శిగా ఉల్లెంగ లక్ష్మణ్, మండల కార్యదర్శిగా ఎన్ సంతోష్ ఎన్నికయ్యారు. అలాగే మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షుడిగా జి భాస్కర్, ఉపాధ్యక్షులుగా నిమ్మల రవి, పి ఆనంద్, ఎ రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా డి కాశీరాం, కార్యదర్శిగా అమ్రాద్ ఒడ్డెన్న, సలహాదారులుగా సాయిలు, తెడ్డు శేఖర్, బాబు, ఇందూర్ ఒడ్డెన్న ఎన్నికయ్యారు. నాయకులు యమున, సత్తెక్క, సుధ, ఎల్ భూమయ్య పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 - క్రావెన్ ది హంటర్ (తెలుగు)-12.10, 6.35, 9.30
బేబిజాన్(హిందీ) - 3.05

స్క్రీన్-2 - మార్కో (తెలుగు) - 10.00, 1.05, 7.05, 10.10
మ్యాక్స్ (తెలుగు) - 4.10

స్కీన్-3- పుష్ప-2 (తెలుగు) - 12.00
ముఫాసా (తెలుగు) - 4.25, 7.15, 10.05

స్కీన్-4 ముఫాసా (తెలుగు) - 10.45
పుష్ప2 - 1.35, 6.00, 10.25

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పషియన్)

స్క్రీన్-1 మాక్స్ (తెలుగు)-10.20 10.40 సై (తెలుగు) - 12.55
మార్కో (తెలుగు) - 4.05
పుష్ప-2 (తెలుగు)-6.55

స్క్రీన్-2 ముఫాసా(తెలుగు)3డీ-10.35
మాక్స్ (తెలుగు) - 1.05
పుష్ప-2 (తెలుగు) - 3.45
మార్కో -7.40, 10.35

స్క్రీన్-3 పుష్ప-2(తెలుగు)-1.05 9.50 ముఫాసా 3డీ- 5.00, 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 పుష్ప-2 (తెలుగు) - 10.20, 2.45
మార్కో (తెలుగు) - 7.10
ముఫాసా (3డీ ఇంగ్లీష్) - 10.15

స్క్రీన్-2 ముఫాసా (3డీ తెలుగు) -11.00, 1.50, 4.40, 7.30
పుష్ప-2 (హిందీ) - 10.20

స్క్రీన్-3 మార్కో (తెలుగు) - 11.05
పుష్ప-2 (హిందీ) - 2.10
పుష్ప-2 (తెలుగు) - 6.15
బేబిజాన్ (హిందీ) - 10.40

స్క్రీన్ -4 క్రావెన్ ది హంటర్(తెలుగు) - 11.00, 7.55
క్రావెన్ ది హంటర్ (ఇంగ్లీష్) - 5.00
మార్కో(తెలుగు) - 1.55, 10.50

లలితామహల్ యుఐ (తెలుగు) - 11.15, 2.15
విడుదల2 (తెలుగు) - 6.15, 9.15

దేవి మార్కో-11.00 2.15 6.10 10.10

నటరాజ్ మ్యాక్స్ (తెలుగు) - 2.00, 9.00
క్రావెన్ ది హంటర్(తెలుగు)- 11.00, 6.00

విజయ్ పుష్ప-2 (తెలుగు) - 10.30, 2.15, 6.10, 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,600	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	73,445		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

సంక్షిప్తం

విరాళాల సేకరణ

ఆర్మూర్‌టౌన్: సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేసేందుకు ఇంటింటికి తిరుగుతూ విరాళాలను సేకరించినట్లు సీపీఎం జిల్లా నాయకుడు పెద్ది వెంకట్‌రాములు తెలిపారు. పట్టణంలోని సుందరయ్య కాలనీలో మంగళవారం సీపీఎం నాయకులు మహాసభ కోసం ఇంటింటికి తిరుగుతూ విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో పల్లపు వెంకటేష్, కొండ గంగాధర్, భూమన్న, నాగరాజు, నవీద్, సైదా బేగం, విఠల్, మస్రద్‌బేగం పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నందిపేట్: మండలంలోని శాపూర్ గ్రామానికి చెందిన నీరడి నాగు అనే బాధితురాలికి మంజూరైన రూ. 38 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, నాయకులు దమ్మాయి శ్రీను, నీరడి సంతోష్, భోజన్న, నీరడి భోజన్న, ఆనంద్, కొమిరె నరేందర్, భాస్కర్, చిన్నయ్య, నర్సయ్య, గంగారాం, గుర్రపు సాయన్న, పోశన్న, రమేశ్ పాల్గొన్నారు.

ముప్కాల్‌లో..

బాల్కొండ: ముప్కాల్ మండల పరిధిలోని పలు గ్రామాల బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ అందజేశారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

డొంకేశ్వర్/ బాల్కొండ: టీపీయూఎస్ మండల కార్యవర్గం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మంగళవారం ఎంఈవో రామకృష్ణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు వన్నెల్‌దాస్ సుదర్శన్, రాచర్ల గంగాధర్, హెచ్ఎం సురేశ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ముప్కాల్ మండల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్, డైరీలను ఎంఈవో జక్కుల రవి మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమేశ్, ఉపాధ్యాయులు రఘు, గంగాధర్, ప్రభాకర్, నర్సయ్య, చంద్రశేఖర్, గంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీల వితరణ

పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద్ రెడ్డి మంగళవారం డ్యుయల్ డెస్క్ బెంచీలను వితరణ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో నరేందర్, హెచ్ఎం మురళి, వీడీసీ అధ్యక్షుడు బార్ల ముత్యం రెడ్డి, ముక్కెర విజయ్, క్లోం మోహన్ రెడ్డి, ములాకిడి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ అరుణ్, వనీత్, అశ్ఫాక్ అహ్మద్, రాజేశ్, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి శివమహాపురాణం కథ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని క్షత్రీయ కల్యాణ మండపంలో బుధవారం నుంచి నిర్వహించే శివమహాపురాణం కథలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌కుమార్‌రెడ్డి, మంగి రాములు మహరాజ్‌కు రాజస్థాన్ మార్వాడి సమాజ్ సభ్యులు ఆహ్వాన పత్రికలను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సమాజ్ సభ్యులు హరీశ్‌కుమార్, పరశురాం, రాజేందర్ హెడ, రేవా సింగ్, శంకర్ బాయ్, కాంగ్రెస్ నాయకులు పండిత్ పవన్, విజయ్ అగర్‌వాల్ తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి శిక్షణ తరగతులు

మాక్లూర్: మండలంలోని అడవిమామిడిపల్లిలో అంబేడ్కరిజంపై ఈ నెల 11, 12వ తేదీల్లో శిక్షణ తరగతులు ఉంటాయని సంఘం జిల్లా నాయకుడు బండారి రాములు అన్నారు. గ్రామంలో మంగళవారం శిక్షణ తరగతులకు సంబంధించిన కరప్రతాలను ఆవిష్కరించారు. తమకు తాము రక్షించుకునేందుకు గాను రాష్ట్రవ్యాప్తంగా సమాత సైనిక్ దళ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

పెర్కిట్: పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం డాక్టర్ మైత్రి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల దృష్ట్యా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోడియం వితరణ

వేల్పూర్: మండలంలోని మోతె ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పోడియంను వితరణ చేశారు. పోడియం ఆవశ్యతను పీఈటీ సురేష్ రోటరీ క్లబ్ సభ్యుడైన వివేకానందను కోరగా ఆయన స్పందించి పాఠశాలకు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు రజనీశ్ కిరాడ్, పాఠశాల హెచ్ఎం వైద్య గణేశ్, రోటరీ క్లబ్ సభ్యులు పుష్పకర్‌రావు, చెలిమెల రాజేందర్, ఖాందేశ్ సత్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదకర రహదారి పరిశీలన

బోధన్‌టౌన్: జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎక్కువ ప్రమాదాలు జరిగే పట్టణంలోని అచంపల్లి ఎక్స్ రోడ్‌ను జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్ పరిశీలించారు. బోధన్ పట్టణ సీఐ వెంకట్ నారాయణ, ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, జాతీయ రహదారి ఏఈఈ సతీశ్, వర్షా నిహంత్ ఉన్నారు.